# 600 చౌక ధరల దుకాణాల్లో ఈ-పోస్ విధానం





ఈ-పోస్ యంత్రాన్ని పరిశీలిస్తున్న పౌరసరఫరాల కమిషనరు రాజశేఖర్, కలెక్టరు బాబు

## పౌరసరఫరాల కమిషనరు రాజశేఖర్

**సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే:** కచ్చితమైన తూకం, ఇతర అక్రమాలు లేకుండా రేషను సరకుల పంపిణీకి దోహదపడే ఈ-పోస్ యంత్రం అనుసంధాన విధానాన్ని రాష్ట్రంలోని 29 వేల చౌక ధరల దుకాణాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించగా, తొలి దశలో ఆరు వేల దుకాణాల్లో ఏర్పాటు చేయనున్నట్టు పౌరసరఫరాల రాష్ట్ర కమిషనరు బి.రాజశేఖర్ తెలిపారు. జిల్లాలో 600 దుకాణాల్లో ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. కలెక్టరు విడిది కార్యాలయంలో ఈ-పోస్ యంత్రాన్ని గురువారం ఆయన పరిశీలించారు. వీటి పనితీరుపై కలెక్టరు బాబు.ఎ కమిషనర్‌కు వివరిస్తూ బయోమెట్రిక్ విధానం, ఐరిస్ విధానాల ద్వారా నిజమైన లబ్ధిదారుని వివరాలను తెలుసుకోవచ్చన్నారు. బియ్యం, పంచదార వంటి తూకాల్లో కూడా మోసాలు లేకుండా అరికట్ట వచ్చన్నారు. గతంలో తూర్పు గోదావరి జిల్లాలో ఈ విధానాన్ని అమలు చేసిన కలెక్టరును కమిషనర్ రాజశేఖర్ అభినందించారు. కార్యక్రమంలో భారత యూనిక్ అథారిటీ సహాయ డైరెక్టరు జనరల్ సత్యనారాయణ, ఆ సంస్థ రిసోర్సు పర్సన్ పి.నాగేశ్వరరావు, డీఎస్ఓ కృష్ణారావు, విజన్‌టెక్ సంస్థ సహాయ మేనేజరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.